జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 3 మార్చి 2026 పేజీలు : 14

2 లో..



## స్పీకర్ పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు

### కరాటేతో పిల్లల్లో
# మానసిక స్థైర్యం పెరుగుతుంది..!

- బెల్టుల ప్రధానం లో సినీనటుడు సుమన్
- విద్యార్థులకు ఆత్మ రక్షణ శిక్షణ అవసరం
- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, మార్చి 02,( ప్రజాజ్యోతి ):**

కరాటే లాంటి ఆత్మ రక్షణ విద్యలతో పిల్లల్లో మానసిక వికాసం, ఆత్మస్థైర్యం పెరుగుతుందని సినీ హీరో సుమన్ అన్నారు. సోమవారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లో కరాటే బెల్ట్, సర్టిఫికెట్ల ప్రధానోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అనుకోకుండా అనేక ప్రమాదాలు ఎదురవుతున్నాయని, ఆత్మ రక్షణ కోసం కరాటే, జూడో లాంటి మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు....మిగతా 2లో

### జర్నలిస్టులుగా సంక్షేమ
# పథకాలను ప్రజలకు చేరేలా చూడాలి



**నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి**
**ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మేయర్ కు ఘన సన్మానం**

**నల్లగొండ టౌన్ మార్చి 2 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వం ప్రజల కోసం తీసుకువస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేలా జర్నలిస్టులు కృషి చేయాలని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి కోరారు. నల్లగొండ మొట్టమొదటి మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిని సోమవారం ప్రెస్...మిగతా 2లో

## వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం..ఎంపీడీవో సునీత

**నూతనకల్.. మార్చ్ 02 (ప్రజా జ్యోతి):**



మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఎన్నిక కాబడిన వార్డు సభ్యులకు జనరల్ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించనన్నట్లు సోమవారం ఎంపీడీవో సునీత తెలిపారు. ఈనెల 4 తారీకు నుండి 8 తారీకు వరకు 5 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించ బడుతుందని,ఈ శిక్షణ కార్యక్రమానికి అలుగునూరు, పెదనెమిల,బిక్కు మళ్ళ ,ఎర్ర పహాడ్,దిర్శనపల్లి, కొత్త తండా,లింగంపల్లి, మాచినపల్లి, మిర్యాల గ్రామపంచాయతీలకు చెందిన నూతనంగా ఎంపిక కాబడిన వార్డు సభ్యులందరికి శిక్షణ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.

### విమర్శల నుంచి...ప్రశంసల వైపు
# రాజగోపాల్ రెడ్డి

- రాజగోపాల్ రెడ్డి పొగడ్తల వెనుక మర్మమేమిటి..!?
- రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి లైన్ క్లియర్ అయినట్లేనా..!?
- అధిష్టానం సీరియస్ అయ్యిందా.. లేక మునుగోడుకు నిధులు కోసమా..!?
- రాజగోపాల్ రెడ్డి వైఖరి పై కాంగ్రెస్ లో చర్చలు



వార్త 2లో

2 లో..



## చిన్నపిల్లలే పెద్ద బాధ్యతలు "లిటిల్ ఫ్లవర్ స్వయం స్వపరిపాలన"

# కరాటేతో పిల్లల్లో మానసిక స్థైర్యం పెరుగుతుంది..!

### - బెల్టుల ప్రధానం లో సినీనటుడు సుమన్

### విద్యార్థులకు ఆత్మ రక్షణ శిక్షణ అవసరం

### -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ నేర్పడం వలన ఆత్మస్థైర్యం పెరుగుతుందని, క్రమశిక్షణ,మానసిక వికాసం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు ఇలాంటివి నేర్పించాలని కోరారు. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కరాటే శిక్షకుడు,కౌన్సిలర్ బూడిద సైదులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులకు బెల్టులు,సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, దేశిడి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# స్పీకర్ పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు

**హాలియా,మార్చి2(ప్రజా జ్యోతి)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో శాసనసభ స్పీకర్ పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ళ శ్రీపాదరావు అని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అభివర్ణించారు. హాలియా మున్సిపాలిటీలో ప్రభుత్వ ఆదేశానుసారం సోమవారం జయంతి వేడుకలు మీటింగ్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీలకు అతీతంగా పని చేసిన స్పీకర్ శ్రీపాదరావు గొప్ప నాయకుడిని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు నకిరేకంటి సైదులు, ప్రసాద్ బాబు,చిట్టి ప్రోలు కరుణాసాగర్,ఎడవల్లి రంజిత్, గడ్డం రమణయ్య మున్సిపల్ అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలే పెద్ద బాధ్యతలు “లిటిల్ ఫ్లవర్ స్వయం స్వపరిపాలన”

భూదాన్ పోచంపల్లి, మార్చి 02 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో సోమవారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సీఎం, ఎమ్మెల్యే, కలెక్టర్, డీఈవో, ఎంఇఓ, చైర్మన్, కౌన్సిలర్లు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల పాత్రలను బాధ్యతగా నిర్వహించారు. ఒక రోజు పరిపాలన అనుభవాల ద్వారా ఉపాధ్యాయుల బాధ్యతలను అర్థం చేసుకున్నామని విద్యార్థులు తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చెరుకు లింగస్వామి, ఉపాధ్యాయ బృందం కళావతి, ఉమా, అర్పిత, కుసుమాంజలి, స్పందన, సంధ్యారాణి, స్వప్న, భానుచంద్రిక, పావని, సంతోష, పూజ, అంజలి, రమ్య, కీర్తన్, శిల్పి, మేఘమాల, దీపన, శిల్ప, కీర్తన, ఐశ్వర్య, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విమర్శల నుంచి...ప్రశంసల వైపు రాజగోపాల్ రెడ్డి

### రాజగోపాల్ రెడ్డి పొగడ్తల వెనుక మర్మమేమిటి..!?

### రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి లైన్ క్లియర్ అయినట్లేనా..!?

### అధిష్టానం సీరియస్ అయ్యిందా.. లేక మునుగోడుకు నిధులు కోసమా..!?

### రాజగోపాల్ రెడ్డి వైఖరి పై కాంగ్రెస్ లో చర్చలు

**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 02, (ప్రజాజ్యోతి) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై వంటికాలితో లేచే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సడన్ గా యూటర్న్ తీసుకున్నాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శలకు బదులు పొగడ్తల వర్షం కురిపించారు. రాజగోపాల్ రెడ్డి ప్రశంసల వైపు మళ్లడం వెనక మర్మమేమిటి రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో చేర్చోప చర్చలు జరుగుతున్నాయి. మంత్రి పదవి కోసం గత సంవత్సరం కాలంగా రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శలు ఎక్కు పెడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తూ వస్తున్నారు. ముఖ్యమంత్రి పదవితో పాటు నిధులు కూడా రేవంత్ రెడ్డి తీసుకువెళ్తున్నాడని సూటిగా నిలదీశారు. తనకు పార్టీ మారిన సందర్భంగా ఇచ్చిన హామీని అధిష్టానం నిలబెట్టుకోవాలంటూ పలుమార్లు హెచ్చరికలు జారీ చేస్తూ వచ్చారు. మునుగోడు నియోజకవర్గం లో మద్యం షాపులను తాను చెప్పినట్టు నడిపించాలంటూ ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా పనిచేస్తూ కొరకరాని కొయ్యగా మారారు. ఇటీవల రేవంత్ రెడ్డి ఢిల్లీలో మాట్లాడుతూ మరో 10 ఏళ్లు నేనే సీఎం గా ఉంటానంటూ వ్యాఖ్యానించడంతో రాజగోపాల్ రెడ్డి స్పందించి విమర్శలకు దిగారు. కాంగ్రెస్లో అలాంటిది సాధ్యం కాదని, తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే ముఖ్యమంత్రి పదవినే టార్గెట్ చేస్తానని హెచ్చరించిన విషయం మరింత సంచలనానికి దారి తీసింది. అలాంటి రాజగోపాల్ రెడ్డి ఉన్నట్టుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులపై ప్రశంశలు కురిపించారు. మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో 200 కోట్లతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు ఆదివారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లు శంకుస్థాపన చేసిన ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి ఉన్నట్టుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పొగడ్తలతో ముంచెత్తడంతో ఇతర రాజకీయ పార్టీల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు ఔరా రాజగోపాల్ రెడ్డి ఇలా మాట్లాడుతున్నాడు ఏమిటని ఒకింత ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఇంటర్నేషనల్ స్థాయిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాఠశాలలను నిర్మిస్తుంది అని కొనియాడారు. ఒక్కో పాఠశాలకు 200 కోట్ల వ్యయంతో 79 పాఠశాలలను నిర్మిస్తున్నారని కొనియాడారు. ఈ పాఠశాలల నిర్మాణంతో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు తెలంగాణ వైపే చూస్తారని ప్రశంసించారు.

**మంత్రి పదవికి లైన్ క్లియర్ క్లియర్ చేసిందా..!?**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని ప్రశంసించడం వెనక మంత్రి పదవి ఇస్తానన్న హామీకి కాంగ్రెస్ అధిష్టానం లైన్ క్లియర్ చేసిందా..? లేక మరి ఏదైనా కారణం ఉండవచ్చునా అని పలువురు చర్చించుకుంటున్నారు. మంత్రి పదవి హామీని నిలబెట్టుకోవాలంటూ ప్రతి సందర్భంలో బాహాటంగా డిమాండ్ చేస్తుండడంతో అధిష్టానం దిగివచ్చి పదవిని ఇవ్వడానికి సమ్మతించినట్లేనని కొందరు మాట్లాడుతుండగా, బాహటంగా విమర్శలు చేయవద్దు అంటూ రాజగోపాల్ రెడ్డిని హెచ్చరించడం వల్లనే తన వైఖరిని మార్చుకొని సీఎంని ప్రశంసించినట్లుగా మరికొందరు చర్చించుకుంటూ ఉండగా, మంత్రి పదవిని ఇవ్వకున్నా వెనకబడిన మునుగోడు అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయిస్తే చాలునని రాజగోపాల్ రెడ్డి ఒప్పుకున్నట్లుగా మరో వైపు చర్చించుకోవడం హాట్ టాపిక్ గా మారింది. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తుందా లేక అడిగినన్ని నిధులు ఇస్తారా అన్నది వేసి చూడాల్సిందే.

# జర్నలిస్టులుగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా చూడాలి

### నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్

### బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

### ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మేయర్ కు ఘన సన్మానం

(మొదటి పేజీ తరువాయి)

క్లబ్ ఆధ్వర్యంలో నల్లగొండలోని ఆమె నివాసంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జర్నలిస్టులు కృషి చేయాలని, కార్పొరేషన్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ప్రజా సంక్షేమంతో పాటు నల్లగొండలో సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని అందులో జర్నలిస్టుల భాగస్వామ్యం కూడా అవసరం అన్నారు. ఏళ్ళ తరబడి ఎదురు చూస్తున్న జర్నలిస్టుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులిమామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్, టీయూడబ్ల్యుజే 143 అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ.. నల్గొండ కార్పొరేషన్ అభివృద్ధికి జర్నలిస్టులుగా తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడాలని మంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టులకు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టులు వెంకట్ రెడ్డి, అల్లి మల్లికార్జున్ యాదవ్, దండంపల్లి రవికుమార్, ఉబ్బని సైదులు, నీలం వెంకటమధు, రెడ్డిపల్లి యాదగిరి, పిల్లలమర్రి శ్రీనివాస్, ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శ్రీనివాస్, కారింగు శ్రీనివాస్, చింత యాదగిరి, రవిశంకర్, వినోద్, రమేష్, పెద్దగోని మధు, పామనగుండ్ల నవీన్,భోగరి రామకృష్ణ, ఓడపల్లి మధు, రవి, కత్తుల హరి, కట్ట యాదయ్య, పెరుమాళ్ళ విజయ్ కుమార్,తదితరులు ఉన్నారు.



# ఉమ్మడి డిస్ట్రిక్స్ చదరంగం పోటీల విజేతలకు బహుమతులు అందజేత



**కోదాడ టౌన్,మార్చి 02 (ప్రజా జ్యోతి):**

కోదాడ ఎమ్మెస్ జూనియర్ డిగ్రీ కళాశాలలో చదరంగం పోటీలు ఏర్పాటు చేసినారు. పోటీలో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిధులుగా కాలేజీ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, పస్య నవీన్ రెడ్డి లు పాల్గొని బహుమతులను క్రీడాకారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టోర్నీ ఆర్గనైజర్ కొండా నరసింహారావు, రవికుమార్, నాగిరెడ్డి, అశోక్ రెడ్డి, రాము, రమేష్ పాల్గొనడం జరిగింది.

# సంవత్సర క్రితం తప్పిపోయిన వ్యక్తి నేటికీ సమాచారం లేదు

## కుటుంబ సభ్యుల్లో ఆందోళన -- ఎస్సై తేజం రెడ్డి వివరణ

**గుండాల, మార్చి 2 (ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం రామారం గ్రామానికి చెందిన మెంట మదర్ సంవత్సరం క్రితం ఇంటి నుండి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఘటనపై గుండాల పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం. తేజం రెడ్డి వివరాలు వెల్లడించారు.రామారం గ్రామానికి చెందిన మెంటా సునీత భర్త మెంటా మదర్ గత సంవత్సరం ఎక్సెల్ మోపెడ్ వాహనంతో ఇంటి నుండి బయలుదేరి తిరిగి ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఘటనకు సంవత్సరం పూర్తవుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందలేదన్నారు. కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లతో పాటు వివిధ ప్రాంతాల్లో వెతికినా ఎలాంటి ఫలితం లేకపోయిందని తెలిపారు.ఇంటి వద్ద ఎక్సెల్ మోపెడ్ వాహనం కూడా లేకపోవడంతో మరింత అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎక్కడ వెతికినా జాడలభించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.



# సకాలంలో రైతులకు రైతుభరోసా నిధులు ఇచ్చి ఆదుకోవాలి - తిరుమలగిరి అశోక్



**మిర్యాలగూడ,మార్చి 02, ( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ లోప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా నిధులు నేటికి అందకపోవడంతో రైతాంగం తీవ్ర ఆవేదనతో ఉన్నారని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు . సోమవారం మిర్యాలగూడ లో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో అశోక్ మాట్లాడుతూ పంట పెట్టుబడికి ముందుగా అందించాల్సినటువంటి రైతు భరోసా నిధులు పంట కోత దశకువచ్చినా ప్రభుత్వం నేటికీ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో వేయకపోవడం బాధాకరం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ రైతులతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. పెట్టుబడి సాయంగా ప్రభుత్వం అందించే సాయం అందకపోవడంతో రైతులు అప్పులు చేస్తున్న సందర్భం తెలంగాణ రాష్ట్రంలో కనిపిస్తోందన్నారు. రైతులను చిన్నచూపు చూస్తున్నటువంటి ఈ ప్రభుత్వంకి రైతులు త్వరలోనే మంచి గుణపాఠం చెప్తారన్నారు. రైతుభరోసా నిధులు తక్షణమే విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నీల వెంకటేష్, రాజేందర్, అనంతయ్య, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మాతృదేవోభవ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



**కోదాడలో మెగా వైద్య శిబిరం. ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు**

**వైద్య శిబిరంలో 300 మందికి పైగా ఉచితంగా వైద్య పరీక్షలు**



**కోదాడ టౌన్,మార్చి 02 (ప్రజా జ్యోతి):**

మాతృదేవోభవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్.ఎస్.వి ఫంక్షన్ హాల్‌లో యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు మాతృదేవోభవ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. శిబిరంలో సుమారు 300 మందికి పైగా రోగులకు గుండె మరియు ఎముకల వ్యాధులకు నిపుణులైన వైద్యులతో ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వాడపల్లి రంగమ్మ, గుండపునేని నాగేశ్వరరావు, పందిరి నాగిరెడ్డి, సొసైటీ కోదాడ అధ్యక్షురాలు పబ్బా గీతా దేవి, కార్యదర్శి ఓరుగంటి రమాదేవి, కోశాధికారి ఇమ్మడి సతీష్ బాబు, గౌరవ అధ్యక్షులు రాచర్ల కమలాకర్,ఉపాధ్యక్షులు బొగ్గారపు రేఖా రాణి, మంజుల, స్వాతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ కు చేరిన టెన్త్ ప్రశ్నాపత్రాలు

**మిర్యాలగూడ,మార్చి 02, ( ప్రజాజ్యోతి ):**

ఈనెల 14వ, తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి సెట్ ప్రశ్నాపత్రాలు సోమవారం మిర్యాలగూడ కు చేరుకున్నాయి . ప్రశ్నపత్రాలను మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో మిర్యాలగూడ మండల విద్యాధికారి ధర్మా నాయక్, పేపర్ కస్టోడియన్లు గుడిపాటి కోటయ్య , బొడ్డు సైదులు ల ఆధ్వర్యంలో చీఫ్ సూపరింటెంట్, డిపార్ట్మెంటల్ అధికారుల సమక్షంలో డిపాజిట్ చేసి లాకప్ కు తాళం వేసి, సీలు వేయడం జరిగిందని అధికారులు తెలిపారు .



# వడ్డెర కులస్తుల జీవనోపాధిని కాపాడాలి

**ఆలేరు మార్చి 2 ప్రజాజ్యోతి**

వడ్డెర కులస్తుల జీవనోపాధిని కాపాడాలని కోరుతూ సోమవారం ఆలేరు తహసిల్దార్ ఆంజనేయులుకు వడ్డెర కులస్తుల రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఐలమల్లు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఆలేరు మండలంలోని గొలనుకొండ గ్రామంలో గల సర్వేనెంబర్ 45 మేడి బావి బండ వద్ద ఐకెపి సెంటర్ ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ మరియు కొంతమంది గ్రామ పెద్దలు ప్రయత్నాలు చేస్తున్నారని, మేడి బావి బండ పై తాత ముత్తాతల నుండి బండ కొట్టుకుంటూ 20 మంది కుటుంబాలు జీవన ఉపాధి పొందుతున్నందున మేడి బావి బండ పై పెట్టే ప్రయత్నాలను నిలుపువేయాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంగం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఐలమల్లు, రాష్ట్ర కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కో అంజయ్య, రాష్ట్ర నాయకులు ఎత్తరి గణేష్, జిల్లా అధ్యక్షులు పల్లపు బాలయ్య, మండల అధ్యక్షులు మార్ల సత్తయ్య,



దిలావర్పూర్ సర్పంచ్ అంజయ్య, కొమ్మరాజుల వెంకటేష్ ,గొలనుకొండ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా రామానుజాచార్యుల జయంతి

**హాలియా,మార్చి2(ప్రజా జ్యోతి)**

ఎం ఆర్ సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత హాలియా ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ముడుంబై రామానుజాచార్యులు 76వ జయంతిని పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామానుజాచార్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఎం ఆర్ సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని 26 మంది పేద విద్యార్థులకు నూతన వస్త్రాలు 74 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పని చేసిన ఉపాధ్యాయులు నరసింహారావు ప్రభాకర్ రావు హనుమంతరావు సంధ్యారాణి సత్యనారాయణ రాజు లతోపాటు పలువురు రామానుజాచార్యులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండా కృష్ణమూర్తి,రామానుజాచార్యుల సతీమణి మంగతాయారు, ఎమ్మార్సీ



ఫౌండేషన్ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి,కార్యదర్శి కుకుడాల ఆంజనేయులు, కోశాధికారి మల్ రెడ్డి నాగిరెడ్డి, పాఠశాలలో విద్యనభ్యసించిన 1985 నుండి 1992-93 పూర్వ ఎస్ ఎస్ సి విద్యార్థులు షేక్ జలీల్,కాకునూరి వెంకటేశం,నక్క శేఖర్,వెంకట్ నారాయణ రెడ్డి, ఆర్కపల్లి ఆంజనేయులు,రంగా నాయక్,చవాకుల రాజు, కొమ్మనబోయిన చంద్రశేఖర్,గంజి శ్రీనివాస్,ఆదిరెడ్డి,మద్దెల ప్రసాద్, ఎల్లయ్య,అబ్బాస్,చాపల నరేందర్,రేపాల రమేష్, కృష్ణంరాజు,హమీద్,భాగ్యలక్ష్మి, భాను శ్రీ,లావణ్య,శోభారాణి, ప్రమీల,ఒంటెద్దు లక్ష్మి,గీత, భిక్షపమ్మ,వసంత పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీల సంక్షేమ పథకాల సాధనకై కరపత్రాలు ఆవిష్కరణ

**ఆలేరు మార్చి 2 ప్రజాజ్యోతి**

ఎస్సీల సంక్షేమ పథకాల సాధనకై మాదిగ దండోరా మార్చి 27న ఇందిరా పార్క్ లో జరిగే నిరాహారదీక్ష మరియు అదేవిధంగా మార్చి 9న అన్ని జిల్లాల కలెక్టరేట్లకు సంక్షేమ పథకాల అమలుకై మెమొరండాలు ఇవ్వడం కోసం సోమవారం కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముదిపాక కృష్ణ ఆలేరు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు అధ్యక్షత వహించగా ఈ

కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బైరిపాక నాగరాజు ,సంఘీ స్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బైరపాక సురేష్, జిల్లా నాయకులు మండల అధికార ప్రతినిధి రామచర్లసిద్ధులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దత్తరపు నరేష్ ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లాజర్, మహేష్ , గంపల విజయ్,అలవాల బాలకృష్ణ, బోగారం మురళి, గొల్లపల్లి రాజు, మద్దూరి సందీప్, గొల్లపల్లి దిలీప్, తదితరులు పాల్గొన్నారు.



# పరశురాములు పార్థివ దేహానికి నివాళులు

**ఆలేరు మార్చి 2 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పదో వార్డు కాన్టెస్టెడ్ కౌన్సిలర్ సుక్క పరశురాములు అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎజాస్ వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాగర్ రెడ్డి ,ఆంజనేయులు, మోహన్ రెడ్డి ,ఉప్పలయ్య, భాస్కర్ ,రామస్వామి, సుధాకర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 10 నా కోదాడ నాభి శిల బొడ్రాయి 8వ వార్షికోత్సవం

**బొడ్రాయి 8వ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి**



**కోదాడ టౌన్, మార్చి 02 (ప్రజా జ్యోతి):**

కోదాడ నాభి శిల బొడ్రాయి అమ్మవారి 8 వ వార్షికోత్సవం ఈనెల 10వ తారీఖున నిర్వహించనున్నట్లు బొడ్రాయి పున ప్రతిష్ట కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు. వేద పండితుల తిథి ప్రకారం పదో తారీకు తెల్లవారుజామున వార్షికోత్సవ వేడుకలు కనుల పండుగగా జరుగనున్నాయని పట్టణ మహిళలు,ప్రజలందరూ బోనాల తో తరలివచ్చి జలాభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పున ప్రతిష్ట కమిటీ సభ్యులు కోట వెంకటేశ్వరరావు, పైడిమర్రి వెంకటనారాయణ, ఆవుల రామారావు, పందిరి సత్యనారాయణ,వేముల రాముడు, పారా వెంకటేశ్వర్లు, పసుపులేటి నరసింహారావు, చింతపండు నరసింహారావు, ఉపేందర్, కోట వెంకటేశ్వరరావు, చలిగంటి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ అజీమ్ ఆధ్వర్యంలో ఘనంగా శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ**

**కోదాడ టౌన్, మార్చి 02 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం కోదాడలో ఘనంగా జరిగాయి. కోదాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ అజీమ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



అజీమ్ మాట్లాడుతూ శివ చరణ్ రెడ్డి నాయకత్వంలో యూత్ కాంగ్రెస్ బలోపేతం అవుతుందని, ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మునగాల మండల అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి, షరీఫ్ బాబా, జానీ మాలిక్ బాయ్ తదితర యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లో వోల్టేజీ సమస్య పరిష్కారానికి కృషి



హాలియా,మార్చి2(ప్రజా జ్యోతి)

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డులో విద్యుత్ వినియోగం పెరగడంతో గత కొన్ని సంవత్సరాల నుండి లోవోల్టేజీ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న లోవోల్టేజీ సమస్యను పరిష్కరించడానికి వార్డు కౌన్సిలర్ మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి కృషి చేశారు.సోమవారం 3వ వార్డు లో 11కేవీ లైన్ నూతన ట్రాన్స్ఫార్మర్ కి వార్డు ప్రజలతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీంతో వార్డులో ఉన్న సమస్య తీరుతుందని చెప్పారు.కౌన్సిలర్ గా ఎన్నికైన వెంటనే సమస్యను తెలుసుకొని తీర్చేందుకు కృషి చేయడంతో వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.వార్డు లో ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి సహకారంతో వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కాకునూరి చిన్న నారాయణ గౌడ్, చిందే లక్ష్మణరావు,కోట శ్రీనివాస్ చౌదరి,పోలా సుధీర్,ఊరే రమేష్, కుమ్మరి కుంట మనీ,దుండిగల రవి రమావత్ శ్రీను,దండ రామిరెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు తీరు మార్చుకోవాలి

## ఆల్ ఇన్సూరెన్స్ అసోసియేషన్ నాయకులు ఎస్ ఎస్ శ్రీనివాసరావు

కోదాడ టౌన్,మార్చి 02 (ప్రజా జ్యోతి):

బ్యాంకర్లు ఇన్సూరెన్స్ రంగంపై కాకుండా తమ సొంత బ్యాంకింగ్ సేవలపైనే దృష్టి సారించాలని ఆల్ ఇన్సూరెన్స్ అసోసియేషన్ నాయకులు ఎస్.ఎస్. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సూచించినట్లుగా, బ్యాంకర్లు కస్టమర్లపై ఇన్సూరెన్స్ పాలసీల కోసం ఒత్తిడి చేయడం సరికాదన్నారు. బీమా రంగంపై పూర్తి అవగాహన లేకుండా పాలసీలను అంటగట్టడం వల్ల వినియోగదారులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.బ్యాంకర్ల మాటలు నమ్మి తొందరపడి పాలసీలు తీసుకుంటే క్లైమ్ సమయంలో ఇబ్బందులు పడవలసి వస్తుందని పాలసీలు




తీసుకోవాలనుకునే వారు బీమా రంగంపై పూర్తి అవగాహన, అనుభవజ్ఞులైన బీమా ఏజెంట్ల ద్వారానే కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని బ్యాంకర్లకు హితవు పలికారు.

# కాలుతో తన్నుతూ.. దుర్భాషలాడుతూ.. వేధిస్తున్న నర్స్ పై సబ్ కలెక్టర్ కు కార్మికుల ఫిర్యాదు

మిర్యాలగూడ, మార్చి 02,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో సూపర్వైజర్ అవతారమెత్తిన నర్స్ స్వర్ణలత తమను నానా దుర్భాషలాడుతూ, కాలుతో తన్నుతూ వేధింపులకు గురి చేస్తుందంటూ పారిశుద్ధ్య కార్మికులు సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో శానిటైజర్ వర్కర్స్ గా గత 30 సంవత్సరాల నుండి ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ లు హాస్పిటల్లో పనిచేస్తూ శానిటేషన్ సెక్యూరిటీ,పేషంట్ కేర్ లో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తు న్నారన్నారు. గత రెండు నెలల నుండి నర్సుగా పనిచేయవలసినటువంటి.స్వర్ణలత సూపర్వైజర్ నంటూ శానిటైజర్ వర్కర్ల మీద వర్కర్లను బాగా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.ఇట్టి విషయాన్ని సూపర్డెంట్ దృష్టికి తీసుకుని పోగా ఆయన కూడా స్వర్ణలత చెప్పింది వినాలని ఇష్టముంటే పని చేయండి లేకపోతే పొండి అని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.నర్సుగా పనిచేయాల్సినటువంటి స్వర్ణలత నేను డిసిహెచ్ బంధువుని నన్ను ఎవరు ఏమి చేయలేరు అని వర్కర్లను బూతులు తిడుతున్నారన్నారు. అంతేకాకుండా పనిచేసే వర్కర్ల దగ్గరికి పోయి, ఊడుస్తున్న వారిని కాలుతో తన్నుతున్నదనీ ఆరోపించారు.సెలవు అడిగితే,ఇవ్వను అని,మీ ఆధార్ కార్డు తీసుకుని రండి మీకు వయసు ఎక్కువ




ఉన్నదని, మిమ్మల్ని అందరిని తీసేస్తానని వర్కర్ల ను బెదిరిస్తున్నది ఈ విషయాన్ని వర్కర్లు చెప్పుకోలేక మానసిక క్షోభ అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పేషెంట్ల కు ట్రీట్మెంట్ చేయటం వదిలి ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ మీద అజమాయిషీ చేస్తూ అందరిని ఇబ్బందులకు గురి చేస్తున్న స్వర్ణలతపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఇప్పటికే సూపర్వైజర్ గా పని చేసిన నాగయ్య ఆమె టార్చర్ తట్టుకోలేక అందులోనుండి వెళ్లిపోయినాడని, ఆమె వేధింపుల నుండి మిగిలిన వర్కర్లను కాపాడాలని, ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అంజనపెల్లి రామలింగం, మండల సమితి సభ్యులు గోగుల యాదగిరి,ఎస్కే షమీం, సాలె జగన్,ఎస్కే రహీం, తదితరులు పాల్గొన్నారు.

# అవంతీపురం లో కబ్జాల పాలైన ప్రభుత్వ భూములను కాపాడాలంటూ...! కలెక్టర్ కు దళిత సంఘాల ఐక్యవేదిక పిర్యాదు

మిర్యాలగూడ, మార్చి 02,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం, గూడూరు గ్రామ శివారులలో ఉన్న ప్రభుత్వ భూములను కబ్జాల చెర విడిపించాలంటూ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మిర్యాలగూడ అధ్యక్షుడు మాడుగుల శ్రీను లు మాట్లాడుతూ ఆలగడప రెవిన్యూ పరిధిలోని అవంతిపురం గ్రామ శివారులోని సర్వేనెంబర్ 88 లో అదే గ్రామానికి చెందిన ఉప్పుతల మహేష్ అనే వ్యక్తి 4.30 ఎకరాల భూమిని, అతని తండ్రి ఉప్పుతల నాగేశ్వరరావు 0-30 గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని కబ్జా చేశారని అదేవిధంగా గూడూరు శివారులోని సర్వేనెంబర్ 629లో 5.00 ఎకరాల ప్రభుత్వ భూమిని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగైన చిమట మదార్ అనే వ్యక్తి ఆక్రమించు కొని దర్జాగా కబ్జా చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వం లోని కొందరి నాయకుల అండదండలతో, అధికారు లను మేనేజ్ చేస్తూ దర్జాగా సాగు చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అట్టి భూములపై సర్వే



నిర్వహించి,కబ్జాలు తొలగించి, భూములను స్వాధీనం చేసుకోవాలని కోరారు. అట్టి ప్రభుత్వ భూములను ప్రభుత్వ కార్యాలయాల కోసం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం వినియోగించుకోవాలని లేదా నిరుపేదలైన పేదలకు పంపిణీ చేయాలని కోరారు. వారి వెంట తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు మొండికత్తి లింగయ్య, కుల వివక్ష పోరాట సమితి రాష్ట్ర నాయకుడు రెమడాల పరశురాములు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్

భువనగిరి, మార్చ్ 2

(ప్రజాజ్యోతి)22వ వార్డు పరిధిలోని ఇందిరానగర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేసి పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం మరియు గర్భిణీ స్త్రీలకూ ఇచ్చే ఆహారాన్ని పరిశీలించడం జరిగింది. అనంతరం కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ మాట్లాడుతూ పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకూ ఇచ్చే ఆహారం నాణ్యతలో రాజి పడొద్దని, ప్రభుత్వం ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పిల్లలకు బాలామృతం మరియు గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నిధులు పెంచి ఎంతో మేలు చేసిందని,స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు అంగన్వాడీ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని చెప్పడం వారికి పిల్లల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనమని, అలాగే త్వరలోనే సొంత అంగన్వాడీ బిల్డింగులను మంజూరు చేస్తానని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారని గుర్తు చేశారు.అనంతరం ఓంకార్ యూత్ బిల్డింగ్ మరియు మహిళా భవనం కి ప్లాన్ కొరకు అధికారులను పిలిపించి కొలతలు తీయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బుషపాక బిక్షపతి,కోళ్ల ప్రవీణ్, బట్టు ఉమా మహేశ్వర్,జాలిగం శివ,బట్టె వరుణ్,బుషపక సంతోష్, దినేష్, కోళ్ల సాయి, బందెల ప్రసన్న, భువన్ పాల్గిన్నారు.



# ఎంపీ--ఎమ్మెల్యేతో మున్సిపల్ పాలకవర్గం భేటీ

## పోచంపల్లి అభివృద్ధి దిశగా కీలక నిర్ణయాలు

**భూదాన్ పోచంపల్లి, మార్చి 02 (ప్రజాజ్యోతి)**

మున్సిపల్ పాలకవర్గం మరియు ప్రజాప్రతినిధుల మధ్య అభివృద్ధి అంశాలపై సానుకూల చర్చలు జరిగాయి. మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్, కౌన్సిలర్లు కలిసి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు.

**శాలువాలతో సత్కారం -- అభివృద్ధికి సూచనలు**

ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలను మున్సిపల్ చైర్మన్ శాలువాలతో సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీ, ఎమ్మెల్యేలు



సూచించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, వీధి దీపాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు మున్సిపల్ పాలకవర్గం చురుకుగా పనిచేయాలని సూచించారు.

**అదనపు బస్సులపై వెంటనే స్పందన**

పోచంపల్లి నుండి హైదరాబాద్‌లోని దిల్‌సుక్ నగర్ వరకు ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండటంతో అదనపు బస్సులు నడపాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎంపీ వెంటనే తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ (టీఎస్ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డితో ఫోన్‌లో మాట్లాడి రెండు అదనపు బస్సులు నడపాలని కోరినట్లు తెలిపారు. దీనికి సానుకూల స్పందన లభించిందని, త్వరలోనే అదనపు సర్వీసులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఈ నిర్ణయంతో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ప్రయోజనం పొందనున్నట్లు పేర్కొన్నారు.

**కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటు**



పోచంపల్లి పరిసర ప్రాంతాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అత్యవసర వైద్య సేవల కోసం 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని చైర్మన్ కోరారు. కార్మికులు, స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడానికి ఇది దోహదం చేస్తుందని వివరించారు. ఎంపీ, ఎమ్మెల్యేలు ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

**పర్యాటక అభివృద్ధిపై చర్చ**

పోచంపల్లి 'ఇక్కత్' హ్యాండ్‌లూమ్ చీరలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉండటంతో పర్యాటకుల రాక పెరుగుతోందని పేర్కొన్నారు. పర్యాటక శాఖ ద్వారా ప్రత్యేక బస్సులు నడపాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా స్థానిక కళాకారులు, వ్యాపారులు ఆర్థికంగా లాభపడతారని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, కౌన్సిలర్లు శ్రీరామ్ మంజుల లింగస్వామి యాదవ్, కొండమడుగు ఎల్లస్వామి, రావుల జంగయ్య యాదవ్, జినుకల లావణ్య యాదగిరి, దేవరాయ కుమార్, నాయకులు గునిగంటి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యం -- మోత్కూరు జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు నగదు పురస్కారాలు

**మోత్కూరు మార్చి 2 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ మోత్కూరు లో ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఘన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు, పోచం నారాయణ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిలో పోటీ తత్వాన్ని పెంపొందించడం తమ సంఘం ముఖ్య లక్ష్యమని తెలిపారు. పూర్వ విద్యార్థుల సంఘం మరియు భారత్ ఎడ్యుకేషనల్ సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గత విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులకు నగదు స్కాలర్‌షిప్‌లు మరియు మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు పోచం కిష్టమ్మ, సత్తయ్య జ్ఞాపకార్థంగా ప్రత్యేక నగదు పురస్కారాలు అందించారు. అలాగే 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు కొణతం రాధాబాయి కోదండరావు మెమోరియల్ తరపున ప్రొఫెసర్ కొణతం చక్రధర్ రావు, కొణతం దామోదర్ రాయుడు నగదు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు, పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి గుజ్జ సోమ నరసయ్య, కార్యవర్గ సభ్యులు మొగుళ్లపల్లి సోమయ్య, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల కృషిని గుర్తించి ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్‌లో మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తారని పూర్వ విద్యార్థుల సంఘం ఆశాభావం వ్యక్తం చేసింది.



## ఆలేరు లో పీ ఓ డబ్ల్యూ పోస్టర్ ఆవిష్కరణ

**ఆలేరు మార్చి 2 ప్రజాజ్యోతి**

గ్రామీణ ప్రాంతాలలో శ్రామిక మహిళల ఉపాధిని దెబ్బతీయడానికి కారణమైన మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన వీ బీ జీ రాం జీ చట్టానికి వ్యతిరేకంగా మార్చి 1నుండి 8వరకు పీ ఓ డబ్ల్యూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవాలను గ్రామ గ్రామాన విజయవంతంగా జరపాలని ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత పిలుపునిచ్చారు. సోమవారం ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినంకు సంబంధించిన పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీత మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం శ్రామిక వర్గ మహిళల ఉపాధి ని దెబ్బతీయడానికి పూనుకున్నదని ఆరోపించారు. పనిభారాన్ని మోపుతూ, వారి శ్రమను దోచుకునేందుకు అదనపు పని గంటలు పెంచుతూ, కార్పొరేట్లకు ఊడిగం చేసే విధానాలను అమలు చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున మహిళా పోరాటాలు నిర్మించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకముకు పేరు మార్చి, రోజులు పెంచి, బడ్జెట్లో కోతలు విధిస్తూ,రాష్ట్రాలపై ఆర్థిక భారాలను పెంచి క్రమంగా ఆ పథకాన్ని రద్దు చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని ఇది 26 లక్షల కోట్ల ఉపాధి జాబ్ హోల్డర్లకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కొనుగోలు



శక్తిని పెంచేందుకు,వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు, ఉపాధి కల్పించేందుకు ఈ పథకాన్ని అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఉపాధి హామీ పథకంలో అత్యధికంగా పని దొరికేది మహిళలకు, దళిత, ఆదివాసి, గిరిజనులకు మాత్రమేనని ఆ పథకం రద్దు చేస్తే ఆ సామాజిక వర్గ ప్రజలు తీవ్రంగా నష్టపోతారని విమర్శించారు. కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం అశేష కార్మిక వర్గం తో పాటు మహిళా కార్మిక వర్గం హక్కులు కోల్పోతారని, అదనపు పని గంటలను భరించాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ సుగుణ,జిల్లా నాయకురాలు, మందనపల్లి ఉప సర్పంచ్ పద్మ శశిరేఖ, గడ్డం పద్మ, తమ్మడి మాధవి,ఇక్కిరి మాధవి,కొమ్మిడి లత, తదితరులు పాల్గొన్నారు.

## సిఏ ఫైనల్ పరీక్ష ఫలితాలలో కస్తాల యువకుడి సత్తా

**చండూరు మార్చి 2 (ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన కట్ట చరణ్ తేజ చార్టెడ్ అకౌంటెన్సీ ఫలితాలలో సత్తా చాటాడు. ఇటీవల విడుదలైన సిఏ ఫైనల్ పరీక్ష ఫలితాలను ఉత్తీర్ణత సాధించాడు. మిత్రులు,తల్లిదండ్రులు కట్ట బిక్షం పద్మ కుమారుడిని అభినందిస్తూ,సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉన్నత పదవులను పొందాలని వారు ఆకాంక్షించారు.



# కుమ్మరి వీధి శివాలయం అధ్యక్షునిగా చిలువేరు శంకర్..ప్రధాన కార్యదర్శిగా చిలువేరు సాయిబాబా

**సంస్థాన్ నారాయణపురం,**

ఫిబ్రవరి 02, (ప్రజాజ్యోతి) : సంస్థ నారాయణపురం మండల కేంద్రంలోని కుమ్మరి వీధిలో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (శివాలయం) నూతన కమిటీ అధ్యక్షునిగా చిలువేరు శంకర్ ప్రధాన కార్యదర్శిగా చిలువేరు సాయి బాబా ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన సమావేశంలో ఉపాధ్యక్షునిగా చిలువేరు రమేష్, కోశాధికారిగా శెట్టి శివకుమార్, సహాయ కార్యదర్శులుగా చిలువేరు రమేష్, చిలువేరు గణేష్, ప్రచార కార్యదర్శిగా చిలివేరు మురళి, సభ్యులుగా చిలువేరు భూపాల్, చెలివేరు రమేష్, ఓరుగంటి లింగస్వామి, బొడ్డుపల్లి గణేష్, బొడ్డుపల్లి శివకుమార్, చిలువేరు శంకర్, చిలువేరు శివకుమార్, చిలివేరు శివలింగం ,చిలువేరు మనీ లు ఎన్నికయ్యారు.





# ద్వారకుంటలో మిన్నంటిన ఆధ్యాత్మిక చైతన్యం..

**వైభవంగా అంకమ్మ తల్లి, కట్ట మైసమ్మ వేడుకలు**

**కోదాడ రూరల్, మార్చి 02( ప్రజాజ్యోతి) :**

కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో అంకమ్మ తల్లి పండుగ మరియు కట్ట మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మొదటి వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. సోమవారం తెల్లవారుజాము నుండే గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.వేడుకల్లో భాగంగా తెల్లవారుజామునే అర్చకులు అమ్మవార్లకు పంచామృతాలతో శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం రకరకాల రంగురంగుల పుష్పాలతో అమ్మవార్లను సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా కొలిచే అంకమ్మ తల్లి, కట్ట మైసమ్మ తల్లి దర్శనం కోసం భక్తులు వేకువజాము నుండే క్యూ లైన్లలో వేచి ఉన్నారు.గ్రామస్తులందరూ ఏకమై నిర్వహించిన ఈ ఉత్సవాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన వస్త్రాలు ధరించి, నెత్తిన బోనాలతో మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా



తరలివచ్చారు. అమ్మవార్లకు బోనం నైవేద్యంగా సమర్పించి, ధూపదీప నైవేద్యాలతో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మరికొందరు భక్తులు అమ్మవార్లకు పట్టుచీరలు, సారె పెట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు.ఈ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ద్వారకుంట గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. గ్రామస్తులు, బంధుమిత్రుల రాకతో వీధులన్నీ కోలాహలంగా మారాయి. గ్రామాభివృద్ధి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామస్తులు ఈ సందర్భంగా అమ్మవార్లను ప్రార్థించారు. ఉత్సవాల నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణాలు జనసందోహంగా మారాయి.

# ప్రభుత్వ అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలి

**-కౌన్సిలర్స్ చిట్టి పోతుల బద్రమ్మ, బెల్లంకొండ సంధ్యారాణి**

**హుజూర్ నగర్ మార్చి 02 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలనీ 16,17 కౌన్సిలర్స్ చిట్టి పోతుల బద్రమ్మ, బెల్లంకొండ సంధ్యారాణి అన్నారు. సోమవారం పట్టణంలోని అంగన్వాడి కేంద్రం 5లో ప్రతి నెల నిర్వహించే గ్రామ పోషకాహార దినోత్సవ అవగాహన



సదస్సు కార్యక్రమంలో కౌన్సిలర్స్ చిట్టి పోతుల బద్రమ్మ, బెల్లంకొండ సంధ్యారాణి ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడారు అంగన్వాడి కేంద్రములో ప్రతి రోజు ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా అందించే భోజన వసతినీ ప్రతి ఒక్క గర్భిణీ బాలింత తప్పనిసరిగా కేంద్రంలోని స్వీకరించాలని గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు ప్రభుత్వ అందించే పౌష్టికాహారాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సోమమ్మ అంగన్వాడి టీచర్ ఆకుల రజిని న్యాయవాదులు జక్కుల నవీన్ చిట్టిపోతుల రమేష్ లబ్ధిదారులైన అనేకమందిని తల్లులు గర్భిణీలు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు

# విద్యార్థులే అధికారులు ఘనంగా "స్వ పరిపాలన దినోత్సవం"

**భూదాన్ పోచంపల్లి, మార్చి 02 (ప్రజాజ్యోతి)**

పట్టణ ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల్లో నాయకత్వ వికాసానికి వేదికగా "స్వ పరిపాలన దినోత్సవం" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలు పోషించి, పాఠశాల పరిపాలనను నిర్వహించడం విశేషం. కార్యక్రమం ఉత్సాహభరితంగా, శ్రద్ధగా సాగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్‌గా కుమారి చెక్క స్వాత్విక, జిల్లా విద్యాధికారిగా వి. మహతి, మండల విద్యాధికారిగా యం. మల్లికార్జున స్వామి, ప్రధానోపాధ్యాయులుగా యస్. అరుణ బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు కె. పుష్పలత, హరిణి శ్రీ, జ్యోతి, బోయ శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# నాగార్జున స్కూల్లో ముందస్తు హోలీ సంబరాలు..

**నూతనకల్.. మార్చ్ 02 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో సోమవారం ముందస్తు హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రంగులు పూసుకుని హోలీ పండుగ జరుపుకున్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే దిశగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,ముగుళ్ల వెంకటనారాయణ,బిక్కి రామన్న, మహమ్మద్ మథిన్,నల్లగొండ వెంకట్,ముగుళ్ల మధుసూదన్, సౌమ్య,,ప్రియాంక,,రాజేశ్వరి ,నవ్య,సునీత,హేమలత,యాస్మిన్, ప్రియాంక,పావని విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా చూడాలి..

**నూతనకల్.. మార్చ్ 02 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల పంచాయతీ కార్యదర్శులు, జి పి ఓ లకు సోమవారం ఎంపీడీవో సునీత తో కలిసి తహసిల్దార్ శ్రీనివాసరావు సమీక్ష సమావేశం



నిర్వహించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా అందించుటకు ఇసుక వాహనం ద్వారా ఆన్లైన్ లో నమోదు చేసుకొనుటకు ఇసుక కావలసిన లబ్ధిదారులను గుర్తించి ఆన్లైన్ లో నమోదు చేయుటకు పంచాయతీ కార్యదర్శులు, జిపిఓలు సహకరించాలని సూచించారు.అనంతరం బిఎల్ ఓ లు,సూపర్వైజర్లకు మ్యాపింగ్ ప్రక్రియ తొందరగా పూర్తి చేయాలని,అలాగే ఓటర్ల జాబితాలో ఫోటోలు కనిపించకుండా ఉండి సరిగా లేని వారిని గుర్తించి సరి చేయుటకు గాను ఆదేశించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికళ, పంచాయతీ కార్యదర్శులు, జిపిఓ లు, బి ఎల్ ఓ లు,సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఘనంగా దివంగత శాసన సభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి





### చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నల్లగొండ మార్చి 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి )**

దివంగత శాసన సభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్,పలువురు అధికారులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, శ్రీదేవి, రమణారెడ్డి,కలెక్టరేట్ ఏ ఓ మోతిలాల్, జిల్లా అధికారులు దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# టీపీవో ను సస్పెండ్ చేయాలని ధర్నా



**ఆలేరు మార్చి 2 ప్రజాజ్యోతి**

ఆలేరు మున్సిపాలిలో విధులు నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి ఇళ్ల నిర్మాణ అనుమతులలో అవక తవకులకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు చేస్తున్నారని ఆయనపై వెంటనే విచారణ జరిపించి సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేస్తూ భారత్ నగర్ కాలనీ ప్రజలు సోమవారం ఆలేరు మున్సిపాలిటీ కార్యలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 8వ వార్డులో నూతనంగా ఇల్లు నిర్మాణం చేస్తున్న వ్యక్తి రోడ్డును ఆక్రమించుకొని ఇల్లు నిర్మాణం చేస్తున్న విషయమై మున్సిపాలిటీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసేప్పటికీ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. టిపిఓ విరస్వామి ఏకపక్షంగా రోడ్డును ఆక్రమించుకొని ఇల్లు నిర్మాణం చేసిన వ్యక్తి వద్ద డబ్బులు తీసుకొని ప్రజలు నడిచే దారికి ఇబ్బందులు గురయ్యే విధంగా వ్యవహరింస్తున్నారని వారు ఆరోపించారు.ఆయన పై వెంటనే విచారణ జరిపించి చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. లేని యెడల మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు జంపాల దశరథ, ఎగ్గిడి సంపత్, ఎగ్గిడి శ్రీనివాస్, చీర శ్రీనివాస్, ఎగ్గిడి పుల్లయ్య, మైల వెంకటేష్, కటకం హరి, కటకం విజయ్, బేతి గణేష్,దయ్యాల సంపత్, ఉమా,లక్ష్మి బాలమని, విమల, ఉన్నారు

# రంజాన్ నాటి ప్రార్ధనల కోసం ఈద్గా లో ఏర్పాట్లు

## పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ,మార్చి 02, ( ప్రజాజ్యోతి ):**





రంజాన్ పర్వదినం రోజున జరిగే ప్రత్యేక ప్రార్థనల కోసం మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ లోగల ముస్లిం ల ఈద్గా (ఖభరస్తాన్ ) లో ముమ్మర ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.సోమవారం ఈద్గాలో జరుగుతున్న ఏర్పాట్లను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పార్టీ కౌన్సిలర్లు,ముస్లిం మైనారిటీ నాయకులతో కలిసి పనులను పరిశీలించారు.రంజాన్ పర్వదినం నాటికి పరిసరాలు పరిశుభ్రంగా చేసి, అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం ఈద్గాలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో అల్పాహార సమయంలో ముచ్చటించారు. ఎమ్మెల్యే తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఉపేందర్ రెడ్డి, కౌన్సిలర్లు జావిద్, హామీదుద్దీన్ (మోయిజ్) సలీం, ఫారూఖ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్లా, అయూబ్, ఇమ్రాన్, వసీం, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్ లకు ఘన సన్మానం

**హుజూర్ నగర్,మార్చి 02(ప్రజా జ్యోతి):**

ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నల్లగొండ సుజాత శ్రీనాథ్,చిట్టిపోతుల భద్రమ్మ, బెల్లంకొండ సంధ్య అమర్, వల్లెపు నాగరాజు లను హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు, హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి లంకెపల్లి నాగార్జున సోమవారం



వారికి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు అభిమల్ల నాగరాజు , ముళ్ళ గోపాలకృష్ణ మెరిగ వంశీ , సాయి తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో పారిశుద్ధ్య నిర్మూలనకు కృషి

**-చైర్మన్, వైస్ చైర్మన్ సహకారంతో అభివృద్ధి పనులు**

**-8వ వార్డు కౌన్సిలర్ కోలా ఉదయభాను**

**హుజూర్ నగర్, మార్చి 02 (ప్రజా జ్యోతి) :**

మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డులో పారిశుద్ధ్య నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు గోవిందాపురం 8వ వార్డు కౌన్సిలర్ కోలా ఉదయభాను అన్నారు. సోమవారం పట్టణంలోని గోవిందాపురంలో మున్సిపల్ సిబ్బందితో డ్రైనేజీలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోలా ఉదయభాను మాట్లాడుతూ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావుల సహాయ సహకారాలతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని అన్నారు. ముఖ్యంగా మంచినీటి సరఫరా పైపులైన్ల నిర్మాణం , వీధిలైట్ల ఏర్పాటు, డ్రైనేజీలను శుభ్రం చేయించడం లాంటి ప్రగతి పనులు చేస్తామని అన్నారు. ప్రజలందరూ రాజకీయాలకతీతంగా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**హుజూర్ నగర్ మార్చి 02 (ప్రజా జ్యోతి)**

ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను



ఆదేశించారు. సోమవారం హుజూర్ నగర్ లోని రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్ల ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమైతే ఎక్కువ మంది లేబర్ తీసుకొని పనులు పూర్తి చేసి మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించడానికి సిద్ధం చేయాలని అన్నారు.బ్లాక్ లో మధ్య గల అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా,త్రాగునీరు,మొక్కలు నాటడం, పెయింటింగ్ పనులు, స్ట్రీట్ లైట్స్ మొదలైన అన్ని రకముల పెండింగ్ పనులు పూర్తిచేయాలని ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కలెక్టర్ ఆదేశించారు.
కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాస్, హౌసింగ్ పిడి సిద్ధార్థ, మిషన్ భగీరథ ఇ.ఇ. కరుణాకర్ రెడ్డి, హార్టికల్చర్ పిడి నాగయ్య, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్,తాసిల్దార్ కవిత ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు అందజేత



**నూతనకల్..మార్చి 02 (ప్రజా జ్యోతి):**

అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గుండ్లసింగారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 10 వ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులను ఫౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జటంగి సతీష్ యాదవ్ సహకారంతో విద్యార్థులకు ఫ్యాడ్లు పెన్నులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి మాధవి బొల్క సైదులు యాదవ్ ఇటికాల మహేష్ గౌడ్ లావుద్య శివ ఉపాధ్యాయులు ఉన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించాలి**

**హాస్టల్ల తనిఖీ ప్రత్యేక అధికారులు నివేదికను సమర్పించాలి**

**ప్రత్యేక అధికారులు వెంటనే మండల స్థాయిలో సమావేశం నిర్వహించాలి**

**బడ్జెట్ వృధా కాకుండా చూడాలి**

**పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**నల్లగొండ మార్చి 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి )**

ఈ ఆర్థిక సంవత్సరం ముగియనున్న దృష్ట్యా ఆయా శాఖల ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించడం పై జిల్లా అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ లో పెట్టుకోవద్దని అన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చెప్పారు. హాస్టల్ల తనిఖీపై నిర్దేశించిన ప్రొఫార్మాలో మండలాల ప్రత్యేక అధికారులు నివేదికను



సమర్పించాలని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31 తో ముగియనున్నందున ఆయా పద్దుల కింద మంజూరైన నిధులు,



చేపట్టిన పనులను నిర్దేశించిన సమయంలో గా పూర్తిచేసేలా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, బడ్జెట్ వృధా కాకుండా చూడాలని అన్నారు.వేసవి కార్యచరణ ప్రణాళిక కు సంబంధించి ప్రత్యేక అధికారులు వెంటనే మండల స్థాయిలో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధి హామీ, స్కాలర్షిప్ ల మంజూరు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఇతర ఇంజనీరింగ్ శాఖలు, తదితర శాఖల ద్వారా చేపట్టిన పనులన్నిటిని ఎట్టి పరిస్థితులలో ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు పూర్తి చేయాలన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.మార్చి 15 నుండి 20 మధ్యలో రబీ ధాన్యం కొనుగోలు ప్రారంభం కానున్న దృష్ట్యా మండలాల ప్రత్యేక అధికారులు భాగస్వాములు కావాలని, రాష్ట్ర జిల్లా స్థాయి నుండి ఎప్పటికప్పుడు రూపొందించే అన్ని రకాల కార్యాచరణ పనులలో భాగస్వాములై విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ ను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలనిఆదేశించారు. రంజాన్ సందర్భంగా ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం ఇచ్చే తోఫా పంపిణీ, మహిళా యోజన, కుట్టు మిషన్ల పంపిణీ, తదితర కార్యక్రమాలన్నింటిని మండలాల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు



స్వీకరించారు.ఈ సోమవారం మొత్తం (123) ఫిర్యాదులు రాగా, రెవిన్యూ శాఖకు (59) ఫిర్యాదులు , జిల్లా అధికారులకు(64) ఫిర్యాదులు వచ్చాయి అని తెలిపారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నాంపల్లి,మార్చి,02(ప్రజా జ్యోతి);మండలంలోని గట్లమల్లేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తమ పాత్రలను పోషించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను



బోధించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ మాట్లాడారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా, ఉన్నతమైన స్థాయిలో ఎదుగుతారని,గురువుల మాటలు వింటే లక్ష్యాన్ని అందుకోవచ్చని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.నాగరాజు, బి.నాగేందర్, జి.సైదులు, స్వాతి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థి ల ప్రాణాలు తీసిన ఎస్ పి ఆర్ స్కూల్ ను సిజ్ చేయాలి

**ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్**

నల్లగొండ మార్చి 2 (ప్రజా జ్యోతి )

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ.. ఇంటర్ పరీక్షలు రాయడానికి వస్తున్న ఇద్దరు విద్యార్థులు ఎస్పీఆర్ స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యానికి బలి కావడం బాధాకరం. తక్షణమే నల్గొండ పట్టణంలోని ఎస్పిఆర్ స్కూల్ ను సీజ్ చేసి మరణించిన విద్యార్థుల ను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ఎస్పిఆర్ స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలకు విరుద్ధంగా పాఠశాలలను నడుపుతూ, విద్యాప్రమాణాలు తుంగలో తొక్కి విద్యార్థుల మానసికతను దెబ్బ తీయడమే గాక సోమవారం ఇంటర్ విద్యార్థుల ప్రాణాలు తీసేదాకా రావడం దూరదృష్టకరం అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మరణించిన విద్యార్థుల కుటుంబాలకు 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ఎస్పిఆర్ స్కూల్ యాజమాన్యం ఆ విద్యార్థుల తల్లిదండ్రులకు తగిన పారితోషికం అందించే విధంగా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా లో ఇటీవల కాలంలో స్కూల్ బస్సు ప్రమాదాలలో విద్యార్థులు మరణిస్తా ఉంటే నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వుండాల్సిన బస్సు డ్రైవర్ ల నిర్లక్ష్యాని కి పిల్లల ప్రాణాలు గాలిలో కలుస్తున్న పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఇప్పటికైనా ఎస్పీ ఆర్ స్కూల్ ను సీజ్ చేయాలని లేని పక్షంలో ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.




# సహజసిద్ధమైన రంగులతో హోళీ సంబరాలు నిర్వహించాలి

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**హోళీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**

**మహిళల భద్రతకు ప్రత్యేక నిఘా.. షీ టీమ్‌ల ముమ్మర పహారా**

**డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగింపు..ఉల్లంఘనలపై కఠిన చర్యలు**

**జిల్లా ప్రజలందరికీ హోళీపండుగ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ**

నల్లగొండ మార్చి 2 (ప్రజా జ్యోతి )



హోళీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపుతూ..హోళీపండుగను సాంప్రదాయబద్ధంగా, పరస్పర గౌరవంతో, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. హోళీ వేడుకల సందర్భంగా సహజసిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని, హానికరమైన రసాయనిక రంగులను వాడకూడదని సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా బలవంతంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని హెచ్చరించారు. ప్రార్థనా మందిరాలు, ప్రజా ప్రదేశాలు, రహదారులపై వాహనదారులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని తెలిపారు.మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇందుకోసం జిల్లాలో షీ టీమ్ బృందాలను ప్రత్యేకంగా మోహరింపజేసి, ప్రధాన కూడళ్లలో మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పండుగ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లకూడదని, చిన్నపిల్లలను అటువంటి ప్రదేశాలకు తీసుకెళ్లరాదని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు సృష్టించినా, అసత్య ప్రచారం చేసినా, సామాజిక మాధ్యమాల ద్వారా అపోహలు వ్యాప్తి చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలందరూ కలిసిమెలిసి, పరస్పర గౌరవంతో, సురక్షితంగా హోళీ పండుగను జరుపుకొని పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# ఎన్ ఎస్ పి భూములను, భవనాలను కాపాడాలి

**ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు అనుమతించాలి**

**ఆక్రమణదారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**డా. యత్రమద కృష్ణారెడ్డి ఎస్ హెచ్ వి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు**

నల్గొండ మార్చి 2 (ప్రజా జ్యోతి)



మిర్యాలగూడ పట్టణంలో గల ఎన్ ఎస్ పి అధీనం లోని భూములు ,భవనాలలో ఆక్రమణల ను తొలగించి, ప్రభుత్వ కార్యాలయములు ఏర్పాటు చెయ్యాలని డా. యత్రమద కృష్ణారెడ్డి సోమవారం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిర్యాలగూడ పట్టణంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మిర్యాలగూడ పట్టణంలో ప్రజలందరికీ అందుబాటులో ఉన్న ఎన్ ఎస్ పి స్థలం, భవనాలు ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు అనుగుణంగా ఉన్నది. ఈ ఎన్ ఎస్ పి ఆధీనంలో ఉన్న భూములు,భవనాలు కొంతమంది ఆక్రమించుకొని భవనాలు కట్టుకోవడం, వ్యాపారాలు నిర్వహించడం. స్థలాన్ని వారి అవసరాలకు వాడు కుంటున్నారని వారు తెలిపారు. దీని విషయంలో ఇప్పటికే పలు ఫిర్యాదులు ఉన్నవి. వీటిని తగిన విధంగా పూర్తి స్థాయిలో సర్వే చేయించి వందల కోట్ల విలువైన ఎన్ ఎస్ పి భూములను, భవనాలను కాపాడాలని ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు అనుమతించాలని. ప్రజలకు ఉపయోగపడేలా తగు చర్యలు తీసుకోవాలని ఆక్రమణదారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాచారా హక్కు వికాస్ సమితి రాష్ట్ర కార్యదర్శి బోగరి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు బైరు సైదులు గౌడ్, చిత్రం శ్రీనివాస్, యాదగిరి, వెంకన్న బాలకృష్ణ, రమేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# మూసుకుపోయిన మురికి నీరు కష్టాలు

**బట్లకాల్వ గ్రామంలో కాలువ శుభ్రత లేక వ్యాధుల భయం**

**అధికారుల నిర్లక్ష్యంతో భట్ల కాలువ మురికి నీరు కష్టాలు**



**మునుగోడు, మార్చి, 02, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని, బట్టల కాలువ గ్రామంలో మురికి కాలువ శుభ్రత లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇంటిముందు కాల్వ మూసకపోవడంతో మురికి నీరు నిలువ ఉండడంతో దుర్వాసన వ్యాపిస్తుంది చిన్నపిల్లలు వృద్ధులు అనారోగ్య సమస్యలతో ఎదుర్కొంటున్నారు సమస్యలను వెంటనే పరిష్కరించి శాశ్వత అండర్ గ్రౌండ్ పైపులు వేయించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# రాష్ట్ర ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**రంగుల పండుగ హోళీ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని కాంక్షించిన మంత్రి**

**నల్గొండ మార్చి 2(ప్రజా జ్యోతి)**

హెలీ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరకి రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారురంగుల పండుగ హోళీ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ పండుగ మన సమాజంలో సోదరభావాన్ని,ప్రేమాభిమానాలను పెంపొందించాలని ఆయన కోరారు. అందరూ కలిసి జరుపుకునే ఈ రంగుల పండుగ మన సంస్కృతికి, ఐక్యతకు నిదర్శనమని, రసాయన రంగులకు దూరంగా ఉండి, ప్రకృతి సిద్ధమైన రంగులతో పర్యావరణానికి హాని కలగకుండా పండుగను జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే ఈ హోళీ, ప్రతి ఇంటిలో సుఖసంతోషాలను, సిరిసంపదలను నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సురక్షితంగా, ఉత్సాహంగా ఈ పండుగను జరుపుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.



# 12 వ బెటాలియన్ లో ఘనంగా దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు






**నల్లగొండ రూరల్ మార్చి 2 (ప్రజా జ్యోతి )**

12వ బెటాలియన్, అన్నేపర్తిలో శ్రీ దుద్దిళ్ల శ్రీపాద రావు 92 వ జయంతి వేడుకలను కమాండెంట్ కె. వీరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ కె. వీరయ్య మాట్లాడుతూ, మంథని శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి శ్రీపాదరావు విజయం సాధించినట్లు తెలిపారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై, అన్ని పార్టీల మద్దతుతో శాసనసభ స్పీకర్‌గా పదవిని అలంకరించారని పేర్కొన్నారు. ఆ పదవికి ఆయన ప్రత్యేక గౌరవం తీసుకువచ్చారని రాజకీయ ప్రముఖులు, విశ్లేషకుల ప్రశంసలు పొందినట్లు తెలిపారు. స్పీకర్ పదవిని బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, తన నియోజకవర్గ ప్రజలతో సన్నిహితంగా ఉండి అభివృద్ధిపై దృష్టి సారించారని కొనియాడారు. విమర్శలను పట్టించుకోకుండా, ప్రశంసలకు లొంగకుండా ప్రజాసేవలో ముందుకు సాగిన మహనీయుడని పేర్కొన్నారు. మహానుభావుల జీవితాలు సమాజానికి మార్గదర్శకమని, వారి త్యాగం, క్రమశిక్షణ, సేవాభావాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. యువత సత్సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు సి. హెచ్. ఆంజనేయ రెడ్డి, నర్సింగ్ వెంకన్న, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అందరి సహకారంతో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి

## మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

## నల్గొండ క్లబ్ ఆధ్వర్యంలో మేయర్, పలువురు కార్పొరేటర్లకు సన్మానం



**నల్లగొండ మార్చి 2 (ప్రజా జ్యోతి)**



నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను అందరి సహకారంతో సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడం జరుగుతుందని నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. నలగొండ క్లబ్ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించి నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, స్థానిక 13వ డివిజన్ కార్పొరేటర్ గుమ్ముల జానకి మోహన్ రెడ్డితో పాటు క్లబ్ లో మెంబర్షిప్ గా ఉండి కార్పొరేటర్లుగా ఎన్నికైన యామ కవితా దయాకర్, ఏదుళ్ల శ్రీధర్ రెడ్డి, గంట్ల అనంతరెడ్డి, మారగోని నవీన్ కుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నల్లగొండ మేయర్ గా అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండను సూపర్ స్మార్ట్ సిటీగా, గ్రీన్ సిటీగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే నల్గొండ కార్పొరేషన్ లో కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, నల్లగొండ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గోలి అమరేందర్ రెడ్డి, డాక్టర్ పుల్లారావు, సుధారాణి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# లింగంవారి గూడెంకు ఆర్టీసీ బస్సు మంజూరు

బస్సులో వచ్చిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



సంస్థాన్ నారాయణపురం,

మార్చి 02, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం లింగంవారి గూడెంలో ఆదివారం సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. గతంలో నడిచిన బస్సును గత రెండేళ్లుగా నిలిపివేశారు. స్థానిక ప్రజలు బస్సు కావాలని కోరడంతో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సంబంధిత అధికారులతో మాట్లాడి బస్సును తిరిగి మంజూరు చేయించారు. నల్లగొండ డిపో నుంచి స్వయంగా బస్సులోని ఎమ్మెల్సీ సత్యం ప్రయాణించి లింగం వారి గూడెం వరకు వచ్చారు. అక్కడ గ్రామస్తులు సిపిఐ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, కే శ్రీనివాస్, పల్లె శేఖర్ రెడ్డి, బలుగూరి నరసింహ, గురిజా రామచంద్రం, తీర్పారి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, గ్రామ సర్పంచ్ కత్తుల జ్యోతి వాసు, వివిధ పార్టీల నాయకులు నాయకులు కత్తుల లక్ష్మయ్య, కత్తుల మల్లయ్య, పల్లె సరళ, సురవి నరసింహా, బద్దుల పెంటయ్య, పల్లె సత్తి రెడ్డి, పందుల యాదగిరి, ఈద మల్లయ్య, బైకని రాజు పాల్గొన్నారు.

# మైనింగ్ ఈ-వేలంలో భారీగా అక్రమాలు

**స్వతంత్ర విచారణ చేసి టెండర్లు రద్దు చేయాలి**

**సుమారు1,100 ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్‌పై స్పష్టత లేకుండానే వేలం**

**ఆ కంపెనీల ఎంపికపై అనుమానాలు..**

**మాజీ మంత్రి కేటీఆర్**

హైదరాబాద్,

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఓ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను కేటీఆర్ ప్రస్తావించారు. సూర్యాపేట జిల్లాలో మైనింగ్ ఈ-వేలంలో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. స్వతంత్ర విచారణ చేసి టెండర్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుమారు1,100 ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్‌పై స్పష్టత లేకుండానే వేలం నిర్వహిస్తున్నారని చెప్పుకొచ్చారు.

## ఆ కంపెనీల ఎంపికపై అనుమానాలు..

ఇందులో ప్రధాన సాంకేతిక వివరాల లోపం సర్వే వివరాలు ఎందుకు వెల్లడించలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. జియోలా జికల్ నివేదికలు ఎందుకు లేవని నిలదీశారు. మినరల్ యాక్షన్ రూల్స్--2015 ఉల్లంఘన జరిగిందన్నారు. తెలంగాణ హైకోర్టు సూచనలని కాంగ్రెస్ సర్కార్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు.

# బుద్ధవనం విశ్వశాంతి కేంద్రంగా తీర్చిదిద్దుదాం

**స్వార్థం వీడి మనది అనే భావనతో ముందుకెళ్దాం మంత్రి**


**గ్రామ గ్రామానికి బుద్ధుని బోధనలు**

**కరుణ,ప్రేమ ప్రజల్లోకి తీసుకెళ్తామని వెల్లడి**

**పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**వైభవంగా ముగిసిన మూడవ బుద్ధ ధమ్మ యాత్ర**





నాగార్జునసాగర్ మార్చ్ 2 ప్రజా జ్యోతి

బుద్ధవనాన్ని అంతర్జాతీయ స్థాయి విశ్వశాంతి కేంద్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర సాంస్కృతిక,పర్యాటక,ఎక్సైజ్ ప్రొహిబిషన్






శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు.సోమవారం నాగార్జునసాగర్ బుద్ధవనంలో జరిగిన మూడవ బుద్ధ ధమ్మ యాత్ర ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు,కర్ణాటక లోని కలబురిగి నుండి నెలరోజుల పాటు సాగిన ఈ పాదయాత్ర బుద్ధవనం చేరుకున్న సందర్భంగా వివిధ దేశాల నుండి వచ్చిన బౌద్ధ భిక్షువులకు ఆయన ఘన స్వాగతం పలికారు,ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ బుద్ధుని బోధనలైన కరుణ,ప్రేమ,దయ ను ప్రజల హృదయాల్లోకి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు,ఇందుకోసం సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బుద్ధుని సందేశాలను జానపద కళారూపాల ద్వారా గ్రామ గ్రామానికి చేరుస్తామన్నారు, రచయితలందరి ద్వారా,వారి సలహాలతో త్వరలోనే ప్రభాత్ భేరి అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం,అలాగే సోషల్ మీడియా మరియు ఇతర ఆధునిక మాధ్యమాల ద్వారా బుద్ధుని తత్వాన్ని నేటి యువతకు అర్థమయ్యేలా వివరిస్తాం మనీ పేర్కొన్నారు,స్వార్థాన్ని వీడి మనది అనే భావనతో ముందుకెళ్తేనే ప్రపంచ సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది, బుద్ధవనం కేవలం పర్యాటక ప్రాంతం మాత్రమే కాదు,ఇది ప్రపంచానికే వెలుగునిచ్చే ఆధ్యాత్మిక కేంద్రం మంత్రి, రానున్న రోజుల్లో బుద్ధవనాన్ని గ్లోబల్ బుద్ధిస్ట్ డెస్టినేషన్‌గా మార్చేందుకు పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తామని మంత్రి పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం బౌద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ సాధారణ మనిషి ఆశావాహ దృక్పథంతో జీవించడానికి బుద్ధుని బోధనలు మార్గదర్శకాలని కొనియాడారు. బుద్ధవనాన్ని జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో గొప్ప టూరిజం మాన్యుమెంట్‌గా విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి,బుద్ధ సాంస్కృతిక అంబాసిడర్ గగన్ మాలిక్,బుద్ధవనం స్పెషల్ ఆఫీసర్ మల్లేపల్లి లక్ష్మయ్య,ఆశ్రయ ఫౌండేషన్ సిద్ధార్థ్, థాయ్‌లాండ్ బౌద్ధ సన్యాసులు,రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఆంజనేయ రెడ్డి తదితరులు మాట్లాడారు ఎమ్మెల్సీ శంకర్ నాయక్,నల్గొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

